# సమానత్వ సాధన

## మందరపు పద్మ లలిత

"ఒరేయ్! జామపండ్లు దొరగా మగ్గాయిరా!" అని నోరూరుతూ జామ చెట్టువేపు ఆశగా చూశాడు మధు మోహన్ తలెత్తిచూసి "అవున్రోయ్" అన్నాడు సంబరపడుతూ. సంధ్య మధుప్రక్కనే నవుస్తున్నది.

"పద, పదా! చెట్టెక్కి కావల్సినన్ని కోసుకు తిందాం భయమేమిటి?" అంటూ మోహన్ ఉత్సాహంగా మధుచెయ్యి పట్టుకుని లాగాడు

మధు జంకుతూ "మీఅమ్మ ఇంట్లోనే వుందికదరా!" అంటూ బిత్తరి చూపులు చూశాడు

"అవున్రా అన్నయ్యా! అమ్మ చూస్తే కొప్పడుతుంది" అంది సంధ్య వంటింటివేపు చూపుపోనిస్తూ

"పోవే సంధ్యా-నువ్వు వట్టి పిరికిదానివి నీకుదగ్గ పిరికివాడు మధు!" అని మోహన్ ఇద్దర్నీ చూసి ఈసడిస్తూ నవ్వి "దేనికైనా గుండెనిబ్బరం వుండాల్రా" అంటూ గబగబా చెట్టెక్కాడు

"అరె-అదేమిటి సంధ్యా నువ్వెక్కుతున్నావ్! ఆడపిల్లవు-నువ్వెక్కొచ్చా? తప్పు! తప్పు! దిగు! దిగు!" అన్నాడు కంగారుగా మధు చెట్టెక్కబోతున్న సంధ్యకేసి ఆశ్చర్యపోయి చూస్తూ

సంధ్య మధుకేసి తీక్షణంగా కోపంతో చూసింది

"ఏం? ఆడపిల్లయినంత మాత్రాన ఎందుకెక్కకూడదు? ఆడపిల్ల-ఆడపిల్ల! నువ్వెక్కితే లేనితప్పు నేనెక్కితే ఎందుకొచ్చింది? స్త్రీలూ, పురుషులూ సమానమేనట తెలుసా?" అంటూ తండ్రిమాటలు గబగబా వల్లించేసింది సంధ్య చెట్టుకొమ్మమీద జాగ్రత్తగా కూర్చుంటూ

మధు గుడ్లు మిటకరించి చూశాడు

"అవున్రా మధూ! నీ కేం తెలుసు? స్త్రీ పురుషు లిద్దరూ సమానమేనట - నాన్నగారు చెప్పారు దేనికీ ఆడా, మొగా తేడా లెంచకూడదట మనం ఏ పని చేస్తే సంధ్యా ఆ పనే చెయొచ్చు-చేసి తీరాలి - చేసి తీరుతుంది" అంటూ పూర్తిగా వస్తున్న అర్థం కాని ఆవేశంతో మాట్లాడాడు మోహన్ మధ్యమధ్య జామపండు కొరుక్కుతింటూ

సంధ్య జామపండు తినటం ఆపి కొద్దిగా ముందుకు వంగింది.

"అవునన్నయ్యా చేసేతీరుతను!" అంది సంధ్య గట్టిగా నొక్కి పలుకుతూ

మధు బుర్రగోక్కున్నాడు

"ఏమిట్రా నాకంతా గొడవగా వుంది. స్త్రీలు, పురుషులు సమానంఅంటే ఏమిటి?" అని అడిగాడు మధు అయోమయంగా చూస్తూ

"అంటే మరేంలేదురా - దేనికీ ఆడా, మొగా తేడా లెంచకూడదు ఆడవాళ్ళు చేసేపని మనం చెయ్యాలి, మనం చేసే పని ఆడవాళ్ళు చెయ్యాలి అంతేరా అది" అని బోధపరిచాడు మోహన్ మధు భుజం తట్టుతూ

మధు తల పంకించాడు.

"ఇన్నాళ్ళు ఆడవాళ్లను మొగవాళ్ళు అణిచేసి వుంచారట వాళ్లని ఎన్నో కష్టాలు పెట్టారట ఎంతో నీచంగా దాసీలా చూశారట. ఎంతసేపూ కాళ్లూ చేతులూ కట్టి పడేసి వంటింట్లోనే కూర్చోబెట్టేవారట నిజానికి ఇద్దరూ సమానులేనట"

సంధ్య చెవులు రిక్కించి వింటున్నది మధుకు అంతా గందరగోళంగా వుంది మోహన్ ఏదో చెప్పబోతున్నాడు

"మరి - మీ ఇంట్లో వంటంతా ఎవరు చేస్తార్రా?" హఠాత్తుగా వంటింటివేపు చూస్తూ మెల్లగా అడిగాడు మధు

మోహన్ నిర్ఘాంతపోయి చూశాడు

"హు! ఇంతసేపు చెప్పినదంతా వట్టి బూడిదలోపోసిన పన్నీరు! ఇవతల నేనేమో నీకు కొత్తకొత్త విషయాలు బోధపరుస్తూంటే అవతల నీ ఆలోచనంతా 'వంట' మీదా? ఖర్మ!" అని నిట్టూరుస్తూ మధును మెల్లగా గదమాయించాడు మోహన్

"అది కాదురా-మీ నాన్నే చేస్తాడేమో తెలుసుకుందామని?" అని బిక్కముఖంతో చూశాడు మధు మోహన్ వైపు

మోహన్ ఉలిక్కిపడి చూశాడు

"నీకు మతిగాని పోయిందేమిటిరా? మొగవాళ్లెక్కడన్నా వంటచేస్తార్రా? అమ్మ వంటచేస్తుంది - నాన్న ఉద్యోగం చేస్తాడు అంతేగాని నాన్న-నాన్న వంట చేస్తాడూ?" అని కోపంతో చూశాడు మధువైపు

"ఇందాక నేకదరా ఆడవాళ్లు చేసేపని మొగవాళ్లు, మొగవాళ్లు చేసేపని ఆడవాళ్లు చెయ్యాలని చెప్పావు" అన్నాడు మధు తల గోక్కుంటూ మధుకు సరిగ్గా అక్కడే అర్థం కావటం లేదు

మోహన్ గతుక్కుమని చూశాడు.

"అవును సుమా! నాకీసంగతి తట్టనేలేదు! ఏమే, సంధ్యా?" అని సంధ్యకేసి ప్రశ్నార్థకంగా చూశాడు మోహన్.

సంధ్య నిర్లక్ష్యంగా చూస్తూ "అడిగేమోలేరా-నాన్నను కనుక్కుందాంలే ఆనక" అంది ధీమాగా

మధు హఠాత్తుగా, కంగారుగా చెట్టుదిగి పరుగెత్తి పారిపోయాడు

"ఒసేయ్ సంధ్యా! సంధ్యా! ఏం చేస్తున్నావే ఆసినీ! ముందు చెట్టు దిగుతావా, లేదా?" అంటూ అప్పుడే ఇవతలకొచ్చిన తల్లి దూరాన్నించే కోపంతో గట్టిగా గదమాయించింది చెట్టెక్కి కూర్చున్న సంధ్యను నిర్ఘాంతపోయి చూస్తూ

సంధ్య మెల్లిగా క్రిందకు దిగింది.

సంధ్యతల్లి నోరు నొక్కుకుంటూ "అవ్వ! ఇదేమిటే ఈ రౌడీ వేషాలు? ఆడపిల్లవు కూడానూ! క్రిందపడి కాలు విరిగితేనో-కుంటిదానివై మూల కూర్చుంటే ఎవడైనా పెళ్ళిచేసుకుంటాడటే? ఎంత అప్రదిష్ట! ఎంతఅప్రదిష్ట" అంది పట్టరాని ఆగ్రహం వెళ్లగ్రక్కుతూ

చెట్టుమీదవున్న మోహన్‌కు కోపం వచ్చింది

"దానికాలు విరక్కూడదు నాకాలు విరిగినా ఫర్వాలేదు!" నేను కుంటోడినై పెళ్లి కకుండా కూర్చున్నా ఫర్వాలేదు!" అంటూ బుంగమూతి పెట్టాడు మోహన్

తల్లి పరకాయించి చూసి "అరినీ! నువ్వూ అక్కడే వున్నావటరా? ముందు దిగుతావా, లేదా?" అని అదలిస్తూ గబగబా చెట్టుదగ్గరి కెళ్ళింది.

కిమ్మనకుండా క్రిందకుదిగిన మోహన్ చెవి నులిపి "ఇంకెప్పుడన్నా ఎక్కావంటే చూడు" అని గుడ్లెర్రచేసి హుంకరించి తల్లి సంధ్యకేసి తిరిగింది

"వాడెక్కాడని నువ్వూ ఎక్కాలా వేం, బుద్ధీ జ్ఞానం వుండనక్కర్లేదూ? ఆడపిల్లవు అణిగీ మణిగీ వుండక వాడు గడెక్కితే గట్టు? ప్రహరెక్కితే పుట్ట ఎక్కుతావూ? వాడితో నంతా నీకు?" అంటూ పట్టరానిఆగ్రహంతో సంధ్యను దబదబా బాదింది తల్లి.

సంధ్య బావురుమని ఏడుస్తూ "చూడు నాన్నా! అమ్మ ఎలా కొట్టిందో!" అంటూ అప్పుడే ఆఫీసునుంచి వచ్చి కాళ్ళూ చేతులూ, కడుక్కోవటానికి పెరట్లోకి వస్తున్న తండ్రి దగ్గరకు పరుగెత్తుకుంటూ వెళ్లి మీదపడింది

తండ్రి సంధ్యను గోముగా బుజ్జగిస్తూ పెళ్ళాంకేసి తీక్షణంగా చూశాడు కోపంతో.

సంధ్యతల్లి మూతీ, ముక్కూ వంకరగా తిప్పింది.

"అదేలాటిపని చేసిందో అడగరేం? చెట్టెక్కి కూర్చున్నదండీ చెట్టు పెళ్ళిడు కొస్తున్న పిల్ల ఇలా రౌడీవేషాలు వేస్తుంటే ."

మాట మధ్యలోనే సంధ్య తండ్రి కోపంతో భీకరంగా గర్జించాడు.

"చాల్చాలే! బొత్తిగా సంస్కారంలేని మనిషివి పడ్డావు నా పాలిట పదేళ్లు ఇంకా నిండనైనా నిండలేదు. అప్పుడే పెళ్లట! పెళ్లి! ఎన్నిసార్లు చెప్పినా తలకెక్కదు." ఆ తర్వాత మాటపెగలక కోపంగా చూస్తూ ఊరుకున్నాడు.

సంధ్య వెక్కి వెక్కి ఏడుస్తూ "చూడు, నాన్నా! అమ్మనన్నుకొట్టింది అన్నయ్యను కొటలేదు. అన్నయ్య ఎక్కువేంటి నా తక్కువేంటి?" అంది అమాయకంగా, మూతి ముడుచుకుని

తండ్రికి బుంగమూతి పెట్టు కూర్చున్న సంధ్యను చూసేసరికి నవ్వాగలేదు

ప్రేమతో సంధ్యబుగ్గ చిదిమి ముద్దుపెట్టు కుంటూ అన్నాడు "అవునమ్మా అవును! నీఅంత తెలివైందికాదు మీఅమ్మ ఆ ఎక్కువ తక్కువలేవీ మీఅమ్మకు తెలియవు అయితే మాత్రం? చెట్లు ఎవరెక్కినా తప్పే! ప్రమాదమే! మోహనూ ఎక్కకూడదూ, నువ్వూఎక్కకూడదు చటుక్కున కాలుజారి క్రిందపడితే" మాటలమధ్యలోనే వీధి లోకి పరిగెత్తుకుపోయిన పిల్లల్ని ప్రేమాను రాగాలతో ఒకసారిచూసి పెళ్లాంవేపు తిరిగాడు

"ఇంకెప్పుడూ వాళ్ళనలా కొట్టకు మెల్లిగా మాటలతో చెప్పితే వాళ్ళకే తెలు స్తుంది ముఖ్యంగా నువ్వు సంధ్యను పల్లెత్తు మాట అన్నా నేను సహించలేను సంధ్యని నా ఆశయాలకు ప్రతిబింబంలా తీర్చిదిద్దుకుం టాను ఉన్నతాభిరుచులతో, ఉత్తమాశయా లతో సంధ్యకు ఉత్తమసంస్కారం, విశాలదృక్పథం అలవడచేసి సంధ్యను మహిళాలోకానికి తలమానికంగా తయారు చేస్తాను సంధ్యకు మహిళా మండలిలో సర్వోత్కృష్టమయిన స్థానాన్ని సంపా దించి పెడ్తాను."

కళ్లు మూసుకుని ఆవేశంతో కవిత్వాలు పలుకుతున్న భర్తనుచూచి నిట్టూరుస్తూ, "బాగుంది!" అని మాత్రం అనగలిగింది సంధ్యతల్లి

సంధ్య తండ్రి అభ్యుదయభావాలు, సంస్కారంకల వ్యక్తి ముఖ్యంగా బాని సత్వంలో క్రుగ్గి మలమల మాడిపోయిన నారీలోకం మీద ఆయనకు అత్యంత సానుభూతి, తగని గౌరవం స్వాతంత్ర్యం, సమానత్వం, స్వేచ్ఛఇత్యాది విషయాల్లో సంధ్యకు, మోహన్‌కు ఈచిన్న తనంలో నుంచే తగినపునాదులు వేయసాగాడు తండ్రి మొత్తానికి వాళ్ళి ద్దర్నీ తన ఆశయాల కనుగుణంగా పెంచు కొస్తున్నాడు

సంధ్య పేదేళ్ళది మోహన్ పన్నెండేళ్ల వాడు. సమానత్వ స్వాతంత్ర్యాలగురించి ఆలోచించగల శక్తిగాని, ఆసక్తిగాని వాళ్లకు లేనేలేదు. కనీసం తండ్రిబోధలు అవగాహన చేసుకుని జీర్ణంచేసుకోగల శక్తి సామర్థ్యం కూడా వాళ్ళలో లేదు ఒక్కమాటలో చెప్పాలంటే తండ్రిబోధనలతాలూకు కొన్ని అస్పష్టమైన వాక్యాలు తప్పించి మరేం తెలియదు.

## 2

రానురాను సంధ్యమనస్సు వికసించటం మొదలుపెట్టింది. తండ్రి కృషి వృధాగా పోలేదు రోజులు గడుస్తున్నకొద్దీ సంధ్య తండ్రిచెప్పే విషయాలు కొద్దికొద్దిగా అవ గాహన చేసుకోగలుగుతున్నది. పదమూ డేళ్ళువచ్చేసరికి సంధ్యకు స్త్రీస్వాతంత్ర్యం గురించి కొన్ని కొన్ని అభిప్రాయాలు ఏర్పడసాగాయి

ఒకరోజు సంధ్య కిటికీలోంచి వూరికినే వీధిలోకి చూస్తూ కూర్చుంది రోడ్డుమీద ఎవరో సైకిల్ తొక్కుకుంటూ పోతు న్నారు. సంధ్య ఆసక్తితో చూసింది.

'అలా రోడ్డుమీద పడిపోకుండా సైకిల్ చరచరా ఎలా నడిచిపోతుందో? ఎలా తొక్కుతారో గదా?—గమ్మత్తుగా, గార డీలా కన్పిస్తుంది తనకంటికి తను కూడా సైకిల్ తొక్కితేనో? ఆడవాళ్ళు సైకలెం దుకు తొక్కరూ? మొగవాళ్ళకున్న స్వాతంత్ర్యం, స్వేచ్ఛ ఆడవాళ్ళ కెందుకు లేవు? దీని అంతేదో తేలుస్తేగాని తనకు నిద్రపట్టదు

గబగబా మోహన్‌దగ్గరకు పరుగెత్తు కుంటూ పోయి "అన్నయ్యా, అన్నయ్యా! నాకు సైకిల్ నేర్పవా?" అంది

మోహన్ సంధ్యవంకాపుడి చూసి నవ్వి


# జీవితమును మలబద్ధకము
## భారముగా చేయనీయకండి




తలనొప్పులు, కోపిష్టితనము ఆకలిమాంద్యము నిస్సత్తువ మందగొడితనము ఇవన్నీ శరీరములోని అపరిశుద్ధతకు పర్యవసానములు కావచ్చును కాని మల బద్ధకము మీ జీవితాన్ని పెద్ద భారముగా చేయనవసరము లేదు బ్రూక్‌లాక్స్ సేవించగనే తిరిగి సత్తువ చేకూరును రుచికరమైన యీ చాకొలెట్ విరేచనకారి మలాశయము శుభ్రపరిచి మలిన పదార్థమును తప్పక నిరపాయముగా వెడలగొట్టును ఈ రాత్రి ఒక చిన్న ముక్క వేసుకోండి రేపు ఎంత హుషా రుగా ఎంత చురుకుగా వుంటుందో గమ నించండి కాని తప్పక మీరడిగేది బ్రూక్‌లాక్స్ అని మాత్రం రూఢి చేసుకోండి.

### బ్రూక్‌లాక్స్
మిమ్ము రాత్రికి రాత్రి
సరిదిద్దును

(వెస్ట్ మినిస్టర్ లాబొరేటరీస్ లిమిటెడ్, లండన్‌వారి నిర్మాణము)

ఇండెంటింగు ఏజంట్లు ఓరియంటల్ మర్కెంటైల్ ఏజన్సీ
మద్రాసు 1
బ్రాంచి : 17/117 నాగేశ్వరరావురోడ్ విజయవాడ 2

# ★ సమానత్వ సాధన ★

మధుతో మాట్లాడుతున్న వాడల్లా సైకిల్ గది లోంచి తేవటానికి సిద్ధంగా లేచాడు.

"సంధ్యా! సంధ్యా!"

తారగొంతుక విని "ఇప్పుడే వస్తాను మధూ!" అంటూ మధుతో చెప్పి బయటకు వెళ్ళింది సంధ్య.

"రా తారా!" అంటూ సంధ్య తార చేయి పట్టుకుని గబగబా మోహన్ గదిలోకి తీసుకెళ్ళిపోయింది

తార మోహన్, మధును చూసి సిగ్గుపడిపోయి జంకుతూ సంధ్యచేయి విడిపించుకుని ఇవతలకొచ్చేసింది.

సంధ్య పకపకా నవ్వింది అదేమిటి తారా! అలా సిగ్గుపడిపోతావ్! మొగవాళ్ళతో మాట్లాడటానికి ఎందుకు జంకాలి? మాట్లాడితే ఏంతప్పు? అంతా కలిసి, మెలిసి ఫ్రీగా వుండాలిగాని ఎంతసేపూ ఎక్కడి కక్కడ ఆడా, మొగా అని అడ్డుగోడలు కట్టుకుంటూ కూర్చుంటే ఏం బాగుంటుంది? ఎంత అసహ్యంగా వుంటుంది!"

అంతా పెరట్లోకి వచ్చారు

సంధ్య సైకిల్ ఎక్కుతుంటే మోహన్ గట్టిగా పడిపోకుండా పట్టుకున్నాడు

తార తెలబోయి చూసి "హాయ్ సంధ్యా! సైకిల్ తొక్కుతావా మొగాడిలా? అందరూ నవ్వుతారులే" అంటూ వెక్కిరిస్తూ నవ్వింది

"ఏం? ఎందుకు తొక్కకూడదూ? ఏపని చేసినా మొగవాడే చెయ్యాలా? నవ్వితే నవ్వనియ్ నేనెవరినీ లక్ష్యపెట్టను నేను సైకిల్ మీదే రోజూ స్కూలుకొస్తాను. చూస్తాను ఎవరేమంటారో?" అని నిర్లక్ష్యంగా తలెగరేసింది సంధ్య.

సంధ్య సైకిల్ నేర్చుకోవటంచూసి తండ్రి మురిసిపోయాడు. ఆడవాళ్ళ సైకిలొకటి కొనిచ్చాడు.

సంధ్య రోజూ స్కూలుకు సైకిల్ మీదే వెళ్ళుతున్నది. సైకిల్ మీద సంధ్యను చూడగానే రోడ్డుమీది అందరికళ్ళూ అప్రయత్నంగా సంధ్యమీదే పడేవి.

మొదటిరోజు సంధ్య సైకిల్ తో కొత్తగా వీధిలో కన్పించేసరికి కొందరు రౌడీపిల్లలు ఉత్సాహంగా విజిల్ వేస్తూ, వెక్కిరిస్తూ, కేకలేస్తూ సంధ్యకు నానా పేర్లుపెట్టి పిలుస్తూ సైకిల్ కు అడ్డంపడి నిలుచున్నారు సంధ్య గట్టిగా అదలించింది చీదరించుకున్నది, హుంకరించింది. ఎన్ని చేసినా వాళ్ళు లేవరు సంధ్యకు కళ్ళంటనీళ్లుతిరగసాగాయి ఇంతలో మధు అటు వెళ్తున్నవాడల్లా గుంపు మధ్య సంధ్యనుచూసి చరచరా వచ్చి అందరినీ చెల్లాచెదురుచేసి సంధ్యను స్కూలువరకూ దిగబెట్టి వచ్చాడు కొత్తలో అందరి వింత చూపులు, నానా కౌతుకాలు అదోలా అనిపించినా కొద్దిరోజు లయ్యేసరికి సంధ్య అంతా అలవాటుచేసుకుంది పాతపడుతున్నకొద్దీ వాళ్ల అల్లరికూడా చాలావరకు తగ్గిపోయింది

చీరలు కట్టుకుంటున్నా సంధ్య సైకిల్ మానలేదు.

తల్లి ఒకసారి గట్టిగా మందలించబోయింది "అదేమిటే-ఇన్నాళ్లు అంటే పోనీ ఏదో చిన్నతనం అనుకుంటే .. ఇప్పటికీ వదలవా?" అని బుగ్గలు నొక్కుకుంది.

సంధ్య కన్నుమంది తండ్రి సంధ్యకు ఆసరా ఇచ్చాడు

సంధ్య కాలేజికికూడా సైకిల్ మీదే వెళ్తున్నది చిన్నతనంలోలాగ 'అల్లరి' వద్దు మణగటంలేదు సరికదా రోజురోజుకూ మితిమీరిపోతున్నది.

సంధ్యను చూసేసరికల్లా "ఓ హో హో! సైకిల్ వాలీ వస్తుందిరోయ్" అంటూ నానా గొడవ చేసేవారు మొగవాళ్లు అందులో చాలామంది సంధ్య సహవిద్యార్థులుకూడా! సంధ్యకు 'సైకిల్ నారి', 'సైకిల్ భామ' లాంటి పేర్లు ఎన్నెన్నో పెట్టేశారు. కాలేజీలో ఆడపిల్లలంతా సంధ్యను చిత్రంగా చూసి ముసిముసినవ్వులు నవ్వుకునేవారు వెక్కిరింతగా సంధ్యకు ఎవరి లక్ష్యమూ లేదు స్త్రీ సహజమైన సిగ్గూ, భయం మొదలైన లక్షణాలు సంధ్యకు చిన్నతనంలోనే హరించుకుపోయాయి.

సంధ్యది ఒకే లక్ష్యం! స్త్రీకి పురుషుడితో సమానంగా స్వాతంత్ర్య గౌరవాలు సంపాదించిపెట్టేంతవరకూ సంధ్యకు నిద్ర పట్టదు ఎవరేమన్నా తనుఖాతరుచెయ్యదలచుకోలేదు. ఆశయసిద్ధికోసం ఎన్ని అవరోధాలున్నా ప్రతిఘటించాల్సిందే!

## 3

యూనివర్శిటీ మరీ దూరమైపోవటంచేత సంధ్య యూనివర్శిటి బస్సులలోనే వెళ్తున్నది

ఒకరోజు సంధ్య బస్సుకోసం నిరీక్షిస్తూ నించుంది. కొంతసేపటికి బస్సువచ్చి ఆగింది.

సంధ్య బస్సులో కాలుపెట్టి స్థలంకోసం దిక్కులు చూస్తున్నది ఎక్కడా ఖాళీ లేదు అమ్మాయిలు కూర్చునేసీటులో సూది మొన మోపటానికికూడా సందులేదు. సంధ్య కదలిపోతున్న బస్సులో పడిపోకుండా దగ్గరలోని సీటు అంచును గట్టిగా పట్టుకుని నిలబడింది రోజూ ఇదేవరస అని విసుక్కుంది సంధ్య

ఎదురుగా వున్న చిన్న సీటులోని అబ్బాయి సంధ్యపై పొకసారి నిర్లక్ష్యంగా చూసి మరి కాస్త దిట్టంగా కూర్చున్నాడు.

"లేవయ్యా లే, ఆడపిల్ల నిలుచుంటే అలా చూస్తూ వూరుకుంటావేం? ఎక్కడో సర్దుకుని ఆ పిల్లకు జాగా ఇచ్చెయ్యి" అని ఒకరిద్దరు చిన్నగా మందలించేసరికి ఆ అబ్బాయి తలెగరేస్తూ "ఎందుకు లేవాలండీ? ఆడవాళ్ళకంటె రెట్టింపుఛార్జి ఇచ్చుకుంటున్నాం అంతడబ్బా పోసుకునికూడా శుభ్రంగా, విశాలంగా కూర్చోవటానికి మాకధికారం లేదా?" అన్నాడు నిబ్బరంగా పెల్లుబుకుతున్న రోషంతో

"చాల్చాల్లేవయ్యా. అంత బుద్ధి లేకుండా మాట్లాడతావేం? అవతల ఆడపిల్ల అలా ఇబ్బందిపడుతూ నించుంటే? ఛీ, ఛీ" అంటూ పదిమందీ గట్టిగా చీవాట్లు వేసేసరికి ఆ అబ్బాయి కాస్త చిన్నబుచ్చుకుంటూ, కోపంగా ఇంకో సీట్లోకి పోయి సణుక్కుంటూ కూర్చున్నాడు.

సంధ్య మనస్సు చివుక్కుమంది. ఆ జాగాలో కూర్చోవాలనే అనిపించలేదు. కోపంతో, అభిమానంతో ఎరుపెక్కిపోతున్న సంధ్య ముఖంచూసి అమ్మాయిలసీట్లో కూర్చున్న తార సంధ్యచేయి పట్టుకుని బలవంతాన ఆ అబ్బాయి ఖాళీచేసిన జాగాలో కూర్చోపెట్టేసింది

"మాట్లాడబోతే అంతా సమానులే, తీరా క్రియకొచ్చేసరికి మాత్రం నెత్తికెక్కించుకున్నట్టే చూడాలి అసలు మనం ఎందుకు లేవాలంట? ఆడపిల్లలకంటె బస్సుఛార్జీ రెండింతలు వసూలు చేస్తున్నారే యూనివర్శిటీ


**తెల్ల వెంట్రుకలుండవు**

(GOVT REGD)

రంగులనుపూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా సువాసన 'మన్ మోహిని హేర్ ఆయిల్' అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు జ్ఞాపకశక్తి కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 5-0-0 3 సీసాలు రు.12-0-0, సగము నెరసివుంటే ఒక సీసా రు 6-0-0 3 సీసాలు రు 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును కోరినవారికి పూచీ

GENERAL LABORATORIES,
(P W) P O Rajdhanwar (H Bhag)

వాళ్ళు మనదగ్గరి? రెట్టింపుడబ్బు పోసు కుని అమ్మాయిలు వచ్చేసరికి వులుకులికి పడుతూ లేచిపోయి అజాగా కౌన్సా వాళ్లకి దానం చేసేసి మనం చేతులు వలుపుకుంటూ నించోవాలా? దండం, దాసోహం అని మహారాజిని చూసినట్టు చూడాలా వాళ్లను? మొత్తానికి ఈ ఆడవాళ్ళు మనమీద భలే అధి కారం చెలాయిస్తున్నారులే! ఈ రోజుల్లో ఆడపిల్లయి పుట్టటంకన్నా మరో అదృష్టం లేదురా" అంటూ ప్రక్క పిల్లాడితో బిగ్గరగా మాట్లాడుతూ తన ఉక్రోషం వెళ్ళ బోసుకుంటున్నాడు ఇందాకటి అబ్బాయి

సంధ్యకి వళ్లు మండిపోయింది. "అధికారం చెలాయిస్తున్నది ఆడవాళ్లా? ఆ రోజులు కనుమాపు మేరలో ఎక్కడా కనుపించటమే లేదే? ఆడవాళ్లను ఎంలో ఉదారంగా చూస్తున్నట్టు ఎందుకలా మాట్లాడటం? యూనివర్శిటీలోనే ఉండాల్సిన హాస్టల్ కారణాంతరాల (?) వల్ల వూళ్ళోకి వచ్చి పడటంమూలాన హాస్టల్ అమ్మాయిలంతా బస్సు ఎక్క రావాల్సివస్తున్నది అందుకోసం ఉచితానుచితాలు తెలిసిన యూనివర్శిటీ వాళ్ళదగ్గరనుంచి పూర్తిఛార్జీ వసూలుచేయ టానికి మనస్కరించలేదు. 'అక్క మూలాన వుక్క బ్రతికిం' దన్నట్లు వాళ్లమూలాన మిగతా ఆడపిల్లలందరికీ కూడా బస్సుఛార్జీ సగం ఇచ్చుకోవటంతోనే సరిపోయింది. పూర్తిఛార్జీ ఇచ్చుకోమంటే ఇవ్వనన్న దెవరు? ఆమాటకొస్తే తను ఆ సగండబ్బు ఇచ్చుకోవడం కూడా దండుగే క్రిక్కిరిసి ఉండే బస్సులో రోజూ ఇలా సీటుకోసం తడుములాడుకోవటమేగా తపవంతు! ఆడపిల్లలందరికీ ఏదో పట్టంకట్టేసినట్టు ఎందుకలా అక్కసు పడతారు? వాళ్ళకేం తక్కువై పోయిందని, వీళ్ళకేం ఎక్కువయి పోయిందని?

సంధ్యకు కోపంతో కళ్ళనీళ్ళు గిర్రున తిరిగాయి ఎలాగో తమాయించుకుని కూర్చుంది.

## 4

"అరె ఏమిటితారా! కుట్టుకుంటూ కూర్చున్నావా?" అంటూ విశ్రాంతిపోతూ వచ్చింది సంధ్య

"ఉస్" అని నిట్టూరుస్తూ "నువ్వేం పట్టనట్టే కూర్చుంటావ్ తారా!" అని కోపంగా అంది సంధ్య

"ఏం కొంప మునిగింది సంధ్యా?" అంది తార కుట్టుమీదనుంచి దృష్టి మరల్చకుండా

సంధ్య వులిక్కిపడి ఆశ్చర్యంగా తారకేసి చూసింది ఇంతవరకు తార ఒక్కతే సంధ్యకు అన్నింటిలోనూ చేదోడు వాదోడుగా ఉంటూ వచ్చింది తక్కిన ఆడపిల్లలంతా సంధ్యను చీదరించుకుని చూస్తే, తారమాత్రం చిన్నప్పటినుంచి వస్తూన్న స్నేహభావాన్ని మరింత పెంపొందించుకున్నది సంధ్య స్నేహంమూలాన్న తారకు సంధ్యలక్షణాలు చాలావరకు అలవడ్డాయి సంధ్యలాగే తారకూడా స్త్రీ స్వాతంత్ర్యం సమానత్వం అంటే ప్రాణాలు విడుస్తుంది. సంధ్యతో ప్రతి మీటింగుకూ ఆసక్తితో హాజరవుతుంది ఆడా, మొగా తేడాలేకుండా నలుగురితో మాట్లాడటం తారకు అలవడటానికి ముఖ్యంగా సంధ్యే కారణం

అలాంటిది తార ఎందుకో ఈమధ్య క్షణక్షణానికి మారిపోతున్నది!

సంధ్య నిస్పృహగా తారకేసి చూసి "బాగుంది! టౌన్‌హాలులో మీటింగుసంగతి మర్చిపోయావా ఏమిటి? ఛీ! ఛీ! ఏమిటి తారా ఇంత అలక్ష్యం! అవతల మనకు స్వాతంత్ర్య సమానత్వగౌరవాలు కరువై మనం అధోగతిలోవుంటే నువ్వు వంటలూ, కుట్లూ చూసుకుంటూ కూర్చుంటావ్ కిఉస్" అని నిట్టూరుస్తూ సంధ్య "మనం అంతా ఉత్సాహంగా నడుంకట్టుకోకపోతే ఎలా చెప్పు, తారా?" అంది సంధ్య బ్రతిమాలే కంఠస్వరంతో

తార ఒకక్షణం కుట్టుకుట్టడం ఆపి సంధ్య ముఖంలోకి చూస్తూ మెల్లగా అంది "నిజం చెప్తున్నాను సంధ్యా! నాకు ఈమీటింగులు, ఈ గొంతుచించుకోవటాలు నచ్చటంలేదు వాటివల్ల మనం సాధించగలిగే దేముంటుంది?"

సంధ్య చర్రుమని లేచింది "మీటింగుల వల్లా, ఉపన్యాసాలవల్లా సాధించలేకపోతే మరి దేనివల్ల సాధించగలం తారా? నలుగురికీ మనతాహతు, మనప్రతిభ చాటుకోకపోతే ఎలా? మనమూ మొగవాళ్ళకంటె దేంట్లోనూ తక్కువకాదని నిరూపించుకోవాలి నలుగురికీ తెలియబరచాలి. మన స్వాతంత్ర్య గౌరవాలు మనం పోరాడి తెచ్చుకోవాలి"

ఆవేశంతో మాట్లాడుతున్న సంధ్యను అయోమయంగా వేలమూపులుమూస్తూ తార అంది "ఏమిటో సంధ్యా? అంతా గొడవ, గొడవగా వుంటుంది. అసలు 'స్త్రీ స్వాతంత్ర్యం' అంటే ఏమిటి సంధ్యా? అవి పూర్వపురోజులుకాని సంధ్యా ఇప్పుడు మనకేం? మనకు కావల్సినంత స్వాతంత్ర్యం వుండనేవుంది మనం మన యిష్టముచ్చినట్టు మొగాళ్ళతో సమానంగా చదువుకోవచ్చు, వుద్యోగాలు చేయొచ్చు"

తార చెప్పటం ముగించనేలేదు, సంధ్య రౌద్రంగా గర్జించింది "ఆపు తారా! సిగ్గు లేదూ నీకు? ఇన్నేళ్ళు వచ్చాయి— 'స్త్రీస్వాతంత్ర్యం' అంటే సరిగ్గా అర్థం కూడా తెలీదు. చదువుకుంటున్నాం, వుద్యోగాలుచేస్తున్నాం, ఎందుకూ మొగవాళ్ళను చూసినంతగౌరవంగా మనల్ని చూస్తున్నారా? అమ్మాయి వుద్యోగంచేస్తుంటే అందరూ 'ఎందుకొచ్చిన ఇబ్బంది?' అంటూ వెక్కిరింతగా ముసిముసినవ్వులు నవ్వటమే కదా? పెళ్ళిళ్ళవిషయంలోనూ, కట్నాల విషయంలోనూ మనస్థితి ఎంత అధోగతిలో వుందో వేరే నోటితో అనుకోవాలా? మనల్ని ఎంతహీనంగా, నీచంగా చూస్తున్నారో నీకింకా సరిగ్గా అర్థంకాలేదు తారా! మనకు పూర్తిస్వాతంత్ర్యం ఇంకా రానేలేదు! తరతరాల బానిసతనపు మత్తులోనుంచి ఇప్పుడిప్పుడే తెలివితెచ్చుకున్నాం. మళ్లా మైకంలో పడిపోకుండా పూర్తి తెలివి తెచ్చుకోవాల్సినవిధి మనమీద వుందితారా!




# పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన వర్తమునురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డువ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశమగనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1-4-0 లకు మాత్రము వి పి. గా పంపగలము (వి పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుడు చేయుడమగును వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించిచూడుడు మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City

# ★ సమానత్వసాధన ★

మనకు రావల్సిన స్వాతంత్ర్యంలో శతాంశ మైనా వచ్చిందో, లేదో ఎంతసంతోషిస్తూ కూర్చున్నావ్ తారా?"

తారమౌనంగా ఎటో చూస్తూనిట్టూర్చింది.

సంధ్య ఆశయసాధన ఇప్పుడిప్పుడే క్రియా రూపం దాల్చింది. ఇంతవరకూ సంధ్య స్త్రీస్వాతంత్ర్యం గురించి పెద్దవాళ్ళు చెప్పే ఉపన్యాసాలను ఎంతో ఆసక్తిగా వింటూ అర్థంచేసుకోవటానికి మాత్రమే ప్రయత్నిస్తూ వచ్చింది

ఇప్పుడు సంధ్య తను స్వయంగా కార్య రంగంలోకి ఉరికింది. పెద్దపెద్ద బహిరంగ సభల్లో తనుకూడా ఉపన్యాసాలివ్వటం, పేరు, ప్రఖ్యాతులుకల పెద్దలచేత ఉప న్యాసా లిప్పించటం. అక్కడికి వెళ్ళటం, ఇక్కడికి వెళ్ళటం - మొత్తానికి సంధ్య బలే హుషారుగా, బిజీగా తిరుగుతోన్నది తన ఏకైక లక్ష్యసాధనకోసం

"ఇంతకూ నువ్వు మీటింగుకు రావా ఏం?" అనడిగింది సంధ్య

"సారీ సంధ్యా!" సంధ్య విస్మయంతో వెళ్ళిపోయింది

ఆ రోజు మీటింగులో సంధ్య కూడా ఒక ఉపన్యాసకురాలే పట్టుమని పదిమంది ఆడవాళ్లు కూడా లేని ఆ సభలో మాట్లాడ టానికే సిగ్గేసింది సంధ్యకు

ఛీ! ఛీ! ఏం ఆడవాళ్లు! తమ విషయం కూడా తమకు పట్టనట్టే కూర్చుంటారు! ఎవరి విషయం వాళ్లకే పట్టకపోతే ఇంకెలా బాగుపడటం? వట్టి మూర్ఖులు. స్వేచ్ఛ అక్కర లేదు, స్వాతంత్ర్యం అక్కర్లేదు-ఎక్కడ పడివుండమంటే అక్కడే వుంటారు సంతో షంగా. ఇలాంటివాళ్ళ సహకారంతో తను గురుతర బాధ్యత నిర్వహించ దలచుకున్నది! మేమూ మనుష్యులమేనని నలుగురితోపాటు నిలబడగలగటం ఎప్పుడో అనుకుని విసు క్కుంది సంధ్య

"కంగ్రాట్యులేషన్స్ సంధ్యా?" అంటూ మోహన్ వచ్చి సంధ్య నభినందించాడు సంధ్యతోటివిద్యార్థులు, గోపాల్, కిశోర్ మొదలైన వాళ్ళంతా కూడా సంధ్యను పొగ డ్తలతో నింపేశారు స్త్రీల విషయంలో పాటుపడటానికి ఎంతో ఆసక్తిచూపిస్తూ నడుం కట్టుకోవటానికి ముందుకొచ్చిన యువకులను చూసి సంధ్య మనస్సు పరవళ్లు త్రొక్కింది ఉత్సాహవంతులైన ఇటు వంటి యువకుల సహకారంతో తను ఎన్నటికైనా తనలక్ష్యాన్ని సాధించి తీరు తుంది! తోటి ఆడవాళ్ళు సహకరించక పోతే తనకు వచ్చిన నష్టం ఏమీ లేదు

ఇంటికి వెళ్తున్నదారిలో సంధ్య "ఎలా వుంది మధూ నా ఉపన్యాసం?" అంది మందహాస వదనంతో, మౌనంగా నడిచి వస్తున్న మధుతో

మధు ఉదాసీనంగా కాస్సేపు ఊరుకుని "సంధ్యా! నే నొక్కమాట చెపుతాను, కోపగించుకోక వింటావుకదూ?" అన్నాడు మెల్లగా

సంధ్య ప్రశ్నార్థకంగా మధుకేసి చూసింది

మధు పరధ్యానంగా ఎటో చూస్తూ "స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం-ఇవన్నీ ఏమిటో సంధ్యా? మనకు వాటిగురించి ఏవేవో 'కన్‌ఫ్యూజ్‌డ్ ఐడియాస్' తప్ప సమగ్రమైన భావనలేదు. ఈ మీటింగులు, ఈ ఉపన్యాసాలు వీటిజోలికి పోకుండా హాయిగా మనిద్దరం పెళ్ళి చేసుకుని సుఖంగా బ్రతుకుదాం సంధ్యా?" అన్నాడు యాచనాపూర్వకమైన కంఠస్వరంతో.

సంధ్య ముఖ్యం క్రోధంతో ఎర్రబడి పోయింది మధును కొట్టేద్దామన్నంత ఆవే శం కలిగింది సంధ్యకు. అయినా ఎందుకో కొట్టటానికి చేతులురాలేదు.

"మధూ!" అని గట్టిగా కోపంతో అరి చింది

"ఈమాట ఈసారి అంటే అన్నావు కాని ఇంకోసారి అన్నావంటే మర్యాద దక్కదు మధూ నా జీవితాన్ని నా ఆశయసిద్ధికోసం, ఏకైక లక్ష్యంకోసం ఎన్నడో అంకితంచేసు కున్నాను 'పెళ్ళి' అంటే ఏమిటో తెలుసా- బానిసతనం - మొగవాడి చేతిక్రింద జీతం, బత్తెంలేని పనిమనిషిగా పడుండట మన్న మాట - సమానత్వం సాధించటానికి కంకణం కట్టుకున్న నేను బానిసతనాని కెలా కట్టు బడగలను మధూ? ఛీ! ఛీ!" అని ఛీదరించు కుంది సంధ్య

మధు ఒకసారి సంధ్యకేసి విరక్తిగా చూసి "కాదు సంధ్యా, నీవు పొరపడు తున్నావు-పెళ్ళంటే బానిసతనమా సంధ్యా? సమానత్వంతో సంచరించే సమవయస్కు లైన ఇద్దరి అనురాగమయ హృదయాలు ఏక మయ్యేది కూడా పెళ్లిలోనే కదూ! ఎప్పటి కైనా నీ మనస్సు తప్పక మారుతుంది సంధ్యా? ఆ నాడు నాకు తప్పక తెలియ జేస్తావు కదూ?" అని అడిగాడు మెల్లగా

"మారదు, మారదు జన్మలో మారదు ముందు నువ్విక్కడి నుంచి కదులు" అంటూ సంధ్య పట్టరాని ఆగ్రహంతో అరిచింది.

## 5

సంధ్య తన ఆశయంపట్ల ఆసక్తి చూపి స్తున్న యువకులను ఎంతో అభిమానంతో చూస్తూ వాళ్లలో ఎంతో కలిసి, మెలిసి చనువుగా ప్రవర్తిస్తున్నది సంధ్యను ఆడ వాళ్ళంతా ఏహ్యభావంతో చూస్తున్నారు. విచ్చలవిడిగా తిరుగుతున్న సంధ్యమీద రక రకాల పుకార్లు లేస్తున్నాయి అయినా సంధ్య ఏమీ లక్ష్యపెట్టటం లేదు తను చేస్తున్న పనిలో అవగింజంతైనా తప్పులేదని సంధ్యకు గాఢ విశ్వాసం

"తారా! సంధ్యప్రవర్తన నాకేమంత బాగోటంలేదు. నువ్వు కొంచెం మందలించి సంధ్యను మంచిమార్గంలోకి తిప్పు తారా! వెర్రి వెర్రి ఆవేశంలో పడిపోయి మతిపో గొట్టుకుంటున్నది సంధ్య. పాపం! సంధ్య




"శక్తి అసూయకురాలు తారా!" అన్నాడు తారతో ఒకరోజు మధు.

తార సన్నగా నిట్టూర్చింది. "నేనేం చెయ్యను మధూ! సంధ్యకు, కళ్ళు కమ్మిన మైకంలో, మనం చెప్పేమాటలు రుచిస్తాయా! అయినా, చూడాలి" అంది తార కొద్ది ఆశతో

సంధ్యను కలుసుకున్నప్పుడు తార మెల్లగా సంధ్యను మందలించింది

"ఎంత పోషకలైనా మొగవాళ్ళతో కలిసి మెలసి అంతలా తిరగటం మంచిదికాదు సంధ్యా-అది మన ఆచార వ్యవహారాలకు పూర్తిగా విరుద్ధమైన పని!" అని

సంధ్య పకపకా, నిర్లక్ష్యంగా నవ్వింది "ఏమిటి తారా! మరీ అంత సంకుచిత బుద్ధితో మాట్లాడతావ్? సోదర సోదరీ భావంతో కలిసిమెలిసి వుంటే తప్పేముంది' మన అన్నయ్యలతో మనం తిరగమూ, అలాగే ఇదీనూ—"

"అయినా నలుగురూ ఏమనుకుంటారు? సంఘం ఏమంటుంది?"

"తారా! ఇంత పిరికివాళ్ళం కాబట్టే మొగవాళ్లు మనకు స్వేచ్ఛ లేకుండాచేసి తరతరాల దాస్యం చేయించుకున్నారు మన చేత. సంఘం అంటుంది తారా! అంటుంది! ఎందుకనదూ? ఇన్నాళ్ళు కట్టిపడేసివున్న కాళ్లను కాస్త వదులుచేసుకుని స్వేచ్ఛగా వూపిరి పీల్చుకుంటే సంఘానికి కళ్లు బాగానే కుట్టాయి. నేను ఏం తప్పుపని చేస్తున్నానని సంఘానికి, లోకానికి వెరవాలి? ఆ విశ్వాసం నా కున్నన్నాళ్లు నాకు ఎవరేమనుకున్నా లక్ష్యంలేదు తారా!" అంది సంధ్య నిర్లక్ష్యంగా తలెగరేస్తూ.

తారముఖం చూస్తూండగానే రంగులు మారింది.

"అంతేగాని సంధ్యా, చెప్పినమాట వినిపించుకోవన్నమాట నిన్ను మంచిమార్గంలోకి త్రిప్పాలనుకోవటం నావెర్రి నువ్వింత రౌడీలా ప్రవరిస్తావని నేను ఎన్నడూ అనుకోలేదు నిన్ను ఆడవాళ్ళెవరైనా గౌరవిస్తున్నారా? నలుగురిలో వున్న గౌరవాన్ని పోగొట్టుకుని ఏదో లేనిగౌరవాన్ని ఎక్కడినుంచో తీసుకువస్తావుకదు సంధ్యా? ఛీ! ఛీ! సిగ్గులేదు నీకు. చిన్నప్పటినుంచీ పెంచుకొస్తున్న స్నేహాన్ని చటుక్కున త్రెంచివెయ్యలేక ఇన్నాళ్లు మెదలకుండా వూరుకున్నానుగాని సంధ్యా ఇకమీదట నీతో స్నేహం నాకు వాంఛనీయంకాదు. గుడ్ బై సంధ్యా!" తార గేటుతలుపులు దూకుడుగా మూసేసింది

సంధ్య సహించరాని బాధతో, చివుక్కుమన్న మనస్సుతో ఇంటికి వెళ్ళిపోయింది ఆడవాళ్ళందరిలో తను గౌరవ మర్యాదలు ఏనాడో పోగొట్టుకుంది. ఆఖరుకు బాల్య స్నేహితురాలు తారకూడా తనని అవమానించి కుంపేసింది. తనేం తప్పుచెయ్యటం లేదుకదా అని సంధ్య విస్మయంతో, దిగ్భ్రమతో ఒక్కసారి తన ప్రవర్తనను సునిశితంగా పరీక్షించుకున్నది. ఏం కనపడిందే? హుఁ! తార తనకు దూరమైనంత మాత్రాన తను దిగులుపడిపోయి ఆశయసాధననుండి విరమించుకుంటుందా? "నాకెవరి లక్ష్యమూ లేదు" అని నిబ్బరంగా అనుకుంది సంధ్య. అయినా సంధ్య మనస్సులో ఏదో కలవరంగానే వున్నది.

"నేను తప్పుదారిలో పడిపోలేదుకదా?" అని సంధ్య విహ్వల హృదయంతో కళ్లు మూసుకుంది

సంధ్య కారాత్రి కునుకుపడితే ఒట్టు. కంచేలుపడిన మనస్సుతో రాత్రంతా వులికులికి పడుతూ కూర్చుంది సంధ్య మధుతో మాట్లాడి ఎన్నిరోజులయ్యిందీ? ఒక్కసారి మధుతో మాట్లాడితే తన హృదయంలోని బాధ కొంతవరకయినా వుపశమిస్తుందేమోనని సంధ్య పదే పదే అనుకుంది.

## 6

సంధ్య ఈమధ్య మరీ బిజీగా వుంటున్నది. మహిళాసభల హడావుడి ముమ్మరంగావుంది రోజుకో ప్రఖ్యాతవ్యక్తి మహిళలు సాధించవలసిన అనేక కార్యక్రమాలనుగురించి గంటలకొద్దీ వుపన్యసిస్తున్నారు, అమోఘమైన సందేశాలిస్తున్నారు సంధ్యకు చేతినిండా పని వుంటున్నది. నడిరేయికూడా నిర్భయంగా వీధుల్లోకివెళ్లి తన కార్యాలు చక్కబెట్టుకుని వస్తున్నది సంధ్య

అర్ధరాత్రివేళ సంధ్య స్టేషనునుంచి సైకిల్ మీద తిరిగివస్తున్నది మరుచటిరోజు మహిళా సభకు అధ్యక్షత వహించాల్సిన సావిత్రీదేవి గారు రాలేదు

దూరంలోని ఒకరౌడీగుంపు సంధ్యను చూసి కేకలేసుకుంటూ వచ్చి చుట్టుముట్టేశారు. హుషారుగా నవ్వుతూ, కేరింతాలు కొడుతూ నానా అల్లరీ చేస్తున్నారు. సంధ్యకు క్రోధంతో, అవమానంతో కళ్ళ నీళ్లు తిరుగుతున్నాయి.

"మీకు అక్కచెల్లెళ్లు లేరా?" అంది సంధ్య కోపంతో, దుఃఖంతో వణుకుతున్న గొంతుకతో.

"వున్నారు లేకేం అయితే వాళ్లు నీలా నడిరేయి బజార్లలో సైకిళ్ళెక్కి తిరగరు." అన్నాడు ఆ గుంపులోంచి ఒకడు. అంతా పక పకా నవ్వారు.

వాళ్ళను వదిలించుకోవాలని సంధ్య నానా ప్రయత్నాలూ చేస్తున్నది.

"ఎవరు? నువ్వా సంధ్యా?"

"సమయానికి దేవుడిలా వచ్చి రక్షించారు గోపాల్ గారు" అంటూ సంధ్య చెల్లా చెదరై పారిపోతున్న రౌడీగుంపుకేసి ఒక



ఎస్ట్రెలా బ్యాటరీలు లిమిటెడ్.,
బొంబాయి-మద్రాస్-ఢిల్లీ-నాగపూర్-కలకత్తా-కాన్పూరు
NAS-56 E-9

# ★ సమానత్వ సాధన ★

పారి చూసి గోపాల్ కేసి కృతజ్ఞతాపూర్వకంగా చూసింది.

"పద సంధ్యా! నిన్ను మీ ఇంటివరకూ వచ్చి దిగబెట్టాను." అంటూ గోపాల్ సంధ్య వెనక నడిచాడు

"ఏమిటిది గోపాల్!" అంది సంధ్య విప్పారపోతూ తనతో మరీ దగ్గరగా వస్తున్న గోపాల్‌ను విదిలించికొడుతూ

"పెద్ద నీతిగలదానిలా మాట్లాడకు సంధ్యా! తెల్లారిలేస్తే పదిమంది మొగాళ్ళను వెంటేసుకుని తిరుగుతూవుంటావు నే నేపాపంచేశానని ఇలా ఈసడించటం" అంటూ గోపాల్ సంధ్యను హెచ్చరించేడు.

సంధ్య దిగ్భ్రాంతురాలయింది. స్త్రీ స్వాతంత్ర్యంపట్ల ఆసక్తి చూపిస్తూ తన కన్నింటిలోనూ చేదోడు, వాదోడుగా వుంటూవచ్చిన గోపాల్ మీద సంధ్యకెంతో సోదరతుల్యమైన గౌరవభావం వుంది. గోపాల్‌కి తనమీద ఇంత నీచమైన అభిప్రాయంవుందా? అనుకుంది సంధ్య చివుక్కుమన్న మనస్సుతో.

ఛీ! ఎంతనీచుడు! అని పళ్ళు పటపటా కొరికి సంధ్య గోపాల్ చెంప చెడేల్‌మని పించి గబగబా సైకిల్ మీద ఇంటికి పరుగు తీసింది

ఆ రాత్రంతా సంధ్య ఏడుస్తూనే కూర్చున్నది ఎంతనీచంగా మారిపోయింది తన బ్రతుకు మొగవాళ్ళందరికీ ఎంత అలుసైపోయింది తను! అందరు మొగవాళ్ళు ఇంత నీచులేనా?

మధుతో తను ఎంత కలిసిమెలిసి తిరిగేది? అయినా అతను ఎన్నడైనా తన ఒంటిమీద చేయివేసి అగౌరవపరచేడా? అనుకోకుండా మధు జ్ఞాపకంవచ్చేసరికి సంధ్యమనస్సు మరింత కలుక్కుమంది ఆనాడు తను మధును కసిరికొట్టిన దగ్గరనుంచీ ఇంతవరకూ తను మధుతో మళ్ళా మట్లాడనేలేదు మధు మాత్రం సంధ్యను మామూలుగా పలకరించాలని ప్రయత్నిస్తూనే వున్నాడు.

అవును! మధుతో మాట్లాడుతూవుంటే మనస్సుకెంత హాయిగావుంటుంది?

'ఏమిటిది? చిత్రంగా మారిపోతున్నాయి' తన భావాలు అనుకుంది దిగ్భ్రమతో సంధ్య జీవితంలో తోడులేకుండానే, బ్రతకగలననుకున్నది.

సంధ్య రాత్రంతా కళ్ళనీళ్ళతో, తలగడ తడుపుతూ విరామంలేని ఆలోచనలతో గడిపింది.

## 7

"నేను మనస్సు మార్చుకున్నాను మధూ!"

"ఏవిషయంలో సంధ్యా?" అని అడిగాడు మధు నిర్లిప్తంగా

సంధ్య త్రుళ్ళిపడ్డది "అదే—మన పెళ్లి విషయం!" అంది మెల్లగా, నీరసంగా.

"ఓ! అదా- నేనూ సరిగ్గా అపకే చేశాను సంధ్యా?"

సంధ్య ముఖంలో నెత్తురుచుక్క లేదు "అంటే?" అంది హీనస్వరంతో, వెలవెలాపోతూ.

"నేను తారను పెళ్లిచేసుకోబోతున్నాను సంధ్యా నేను పిరికివాడిని సంఘం అంటే నాకు లక్ష్యం వుంది. మర్యాదను నేను మన్నిస్తాను వడిలేయి విచ్చలవిడిగా షికార్లు తిరిగే నీతో నాకు పొత్తుకుదరదు సంధ్యా నువ్వు ఏ తప్పుపనీ చేసివుండవని నాకు గట్టిగా తెలుసు అయినా నిన్ను భార్యగా కట్టుకుని నేను లోకులదృష్టిలో ఘోరమైన హీనస్థితికి దిగజారలేను సంధ్యా. నీ ఆశయాలు నాకు అర్థంకానివి. వాటి కనుగుణంగా నేను వర్తించలేను" అన్నాడు మధు దూరంలోకి చూస్తూ.

సంధ్యముఖం లజ్జావమానాలతో కంది పోయింది బుర్రంతా గిర్రుగిర్రున తిరుగుతున్నది పట్టలేని శోకంతో గబగబా ఇంటికొచ్చి పడ్డది.

తార ఇంటితలుపులు బంద్! మధు హృదయకవాటాలు బంద్! ఎక్కడా తనకు చోటులేదు. ఆడవాళ్లు, మొగవాళ్లు ఎవ్వరూ తనను ప్రేమించటంలేదు అంతా తనను గాఢంగా ద్వేషిస్తున్నారు. తను ఏకాకి! ఎవ్వరూ తనముఖం చూసేవాళ్లే లేరు.

స్వాతంత్ర్యం, సమానత్వం అంటే ఏమిటో తనకు సరిగ్గా తెలుసునా? ఆనాడు తారను కసిరికొట్టింది ఏవో గజిబిజీగా అల్లుకుని అస్పష్టంగా కన్పిస్తున్న వూహాలుతప్ప తనకు ఏంతెలుసు? స్వేచ్ఛ పేరిట తనేం చేసింది? నలుగురి మొగాళ్లతో స్వైరవిహారం చేయటం తప్ప. సమానత్వం సాధించబోయి తనేం తెచ్చుకుంది వట్టి అవమానం తప్ప. తనను అడ్డేవాళ్లు లేకపోయారు. తన యిష్టం వచ్చినట్లల్లా చేసింది, యిష్టంవచ్చినట్టు తిరిగింది స్వాతంత్ర్యం సాధిస్తున్నానని గర్వపడింది తండ్రి ఆశయాల కనుగుణంగా మహిళాలోకానికి తలమానికంగా తయారవుతున్నానని మురిసిపోయింది.

అర్థంకాని ఆవేశాలకు లోబడి తన జీవితాన్ని శాశ్వతంగా పాడుచేసుకున్నది తను మధు చెప్పినప్పుడే అతనిమాట వింటే ఎంత బాగుండేది అనుకుని కన్నీళ్ళు కారుస్తూ నిట్టూర్చింది సంధ్య.

* * *

"అరె ఏమిటిది సంధ్యా? సైకిల్ నెందుకలా విరగ్గొట్టేస్తున్నావు?" అంటూ విస్మయంతో ప్రశ్నించాడు మోహన్ ఏదో పడగొడ్తున్న శబ్దంవిని లోపలినుంచి బైటికి వస్తూ

సంధ్య ఒక క్షణం మాట్లాడకుండా సైకిల్ మీద గట్టిగా సుత్తితో దెబ్బలు వేసింది.

"నాకింక దీనితో అవసరంలేదు. ఆమాటకొస్తే జీవితంలో నాకింక దేనితోనూ అవసరం లేదు అన్నయ్యా" అంది సంధ్య నిశ్శబ్దంగా ఏడుస్తూ నిట్టూరుస్తూ. ★




జియో ఫ్రీ మేనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,